ప్రజాశక్తి

ఆదివారం 20 జులై 2025 | 5 | శ్రీ సత్యసాయి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

బ్రాండెడ్ మాటున నకిలీ..!

యథేచ్ఛగా నకిలీ వాటర్‌బాటిళ్ల విక్రయాలు
శుద్ధి ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘన
ప్రజారోగ్యంతో చెలగాటం

ప్రయివేటు నీటిశుద్ధి కేంద్రాల నిర్వాహకులు ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి కాసుల వేట సాగిస్తున్నారు. కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా ప్యాకెజ్డ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రముఖ బ్రాండ్లు బిస్లరీ, కిన్లీ పేర్లలో కొన్ని అక్షరాలను అటు ఇటు మార్చేసి మోసం చేస్తున్నారు. దాహం తీర్చుకునేందుకు ఓ వాటర్ బాటిల్ కొంటే అది బ్రాండెడ్ వాటర్ బాటిల్‌ను పోలి ఉంటుంది. అదే కలర్.. అచ్చం అలాంటి లోగో. అయితే కేవలం ఒకటి రెండు అక్షరాలు మాత్రం తేడా ఉంటుంది. అదే బ్రాండెడ్ వాటర్ బాటిల్ అని చెప్పి అంటగడుతుంటారు. తెలియని వాళ్లు ఆ బాటిలే కొనుక్కుని తాగుతుంటారు. అది పూర్తిగా నకిలీ. వ్యాపారులు అధిక ధనార్జనే ధ్యేయంగా తక్కువ రేటు నకిలీ బ్రాండ్ బాటిళ్లను అంటగడుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇదంతా బహిరంగంగా సాగుతున్నా.. అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు రెస్టారెంట్లు, బస్టాండ్లు, బేకరీల్లో నకిలీ బ్రాండ్లే అధికంగా కనిపిస్తున్నాయి.

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రయివేటు నీటిశుద్ధి కేంద్రాల నిర్వాహకులు ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి కాసుల వేట సాగిస్తున్నారు. కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా ప్యాకెజ్డ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రముఖ బ్రాండ్లు బిస్లరీ, కిన్లీ పేర్లలో కొన్ని అక్షరాలను అటు ఇటు మర్చేసి మోసం చేస్తున్నారు. దాహం తీర్చుకునేందుకు ఓ వాటర్ బాటిల్ కొంటే అది బ్రాండెడ్ వాటర్ బాటిల్‌ను పోలి ఉంటుంది. అదే కలర్.. అచ్చం అలాంటి లోగో. అయితే కేవలం ఒకటి రెండు అక్షరాలు మాత్రం తేడా ఉంటుంది. అదే బ్రాండెడ్ వాటర్ బాటిల్ అని చెప్పి అంటగడుతుంటారు. తెలియని వాళ్లు ఆ బాటిలే కొనుక్కుని తాగుతుంటారు. అది పూర్తిగా నకిలీ. వ్యాపారులు అధిక ధనార్జన ఆశతో తక్కువ రేటు నకిలీ బ్రాండ్ బాటిళ్లను అంటగడుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇదంతా బహిరంగంగా సాగుతున్నా. అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు రెస్టా రెంట్లు, బస్టాండ్లు, బేకరీల్లో నకిలీ బ్రాండ్లే అధికంగా కనిపిస్తున్నాయి.

బ్రాండెండ్ ముసుగులో దందా...

ఉమ్మడి జిల్లా లో బిస్లరీ, కిన్లీ బ్రాండ్లను పోలి ఉన్న బాటిళ్లను పలుచోట్ల అధికంగా విక్రయిస్తున్నారు. నిత్యం 5 వేల వరకు బాటిళ్ళు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో తయారైన లేబు ళ్లను తీసుకొచ్చి ఇక్కడి బాటిళ్లకు అతికిస్తున్నారు. బ్రాండ్‌లకు ఏమాత్రం తీసిపోని అచ్చం అదేవిధంగా ఉండే లేబుల్లు తయారు చేయించి వాటర్ బాటిళ్లకు అతికిస్తున్నారు. అనంతపురం, గుంతకల్లు, మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ వాటర్ బాటిళ్ల తయారీ యథేచ్ఛగా జరుగుతోంది.

ఆర్టీసీ బస్టాండ్లలో అధిక విక్రయాలు

బస్టాండ్లలో విక్రయించే వాటర్ బాటిళ్లలో అసలు ఏదో.. నకిలీ ఏదో.. అంత సులువుగా కనుక్కోలేని పరిస్థితి నెలకొంది. బస్టాండ్లలో బ్రాండెడ్‌ను పోలిన నకిలీ వాటర్ బాటిళ్లను అంటగడుతున్నారు. ఈనకిలీ వాటర్ బాటిళ్ల గుట్టు తెలిసినవారు బ్రాండెడ్ వాటర్ బాటిల్ అడిగితే అలాంటి వారికి ఇచ్చేందుకు తక్కువ సంఖ్యలో బ్రాండెడ్ బాటిళ్లను ఉంచుకుంటున్నారు. లీటరు బ్రాండెడ్ వాటర్ బాటిల్ ధర వ్యాపారులకు రూ.16 ఉంటుంది. దానిని రూ.20లకు విక్రయిస్తే రూ.4 లాభం వస్తుంది.అర లీటరు బాటిల్ ధర రూ.8 ఉండగా రూ.10కి విక్రయిస్తే రూ.2 మాత్రమే లాభం వస్తుంది. బ్రాండెడ్‌ను పోలిన నకిలీ బాటిల్ లీటరు హోల్‌సేల్ ధర రూ.9.80. అరలీటరు రూ.4.50కే లభిస్తున్నాయి. వీటిని కూడా లీటరు రూ.20, అర లీటరు రూ.10కి విక్రయిస్తున్నారు. విపరీతమైన లాభం ఉండడంతో వ్యాపారులు లోకల్ వాటర్ బాటిళ్లనే ప్రయాణికులు. ప్రజలకు అంటగడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్ల పరిధిలో 700కిపైగా దుకాణాలున్నాయి. వీటిలో 400కుపైగా దుకాణాల్లో ఈ లోకల్ వాటర్ బాటిళ్ల విక్రయాలు అధికంగా సాగిస్తు న్నారు. ఒక్కో దుకాణంలో రోజుకు 10 నుంచి20 కేసుల వాటర్ బాటిళ్లను అమ్ముతున్నారు.

పెనుకొండ పారిశ్రామిక ప్రాంతంలో అధికం

పెనుకొండ కియా కార్ల పరిశ్రమ, పారిశ్రామిక ప్రాంతాల్లో నకిలీ వాటర్ బాటిళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి లారీలు, కంటైనర్ల డ్రైవర్లు క్లీనర్లు ఇక్కడికి అధికంగా వస్తుంటారు. వారికి నకిలీ బ్రాండ్లు ఉన్న వాటర్ బాటిల్ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కిన్లే, బిస్లరీ, టాటా కాపర్ తదితర బ్రాండ్లను పరిమిత సంఖ్యలో ఉంచి నకిలీలని ఎక్కువగా విక్రయిస్తున్నారు.
కియా పరిశ్రమలో మాత్రం కేవలం బిస్లరీ, కిన్లే వాటర్ బాటిల్ తప్ప ఇతర బ్రాండ్లను వారు అనుమతించరు. కదిరికి చెందిన ఏజెన్సీ నిర్వాహకులు బిస్లరీ వాటర్ బాటిల్ సరఫరా చేస్తున్నారు. పెనుగొండ చెందిన మరో ఏజెన్సీ నిర్వాహకులు కిన్లే వాటర్ బాటిళ్లను కియాకు సరఫరా చేస్తున్నారు. అనుబంధ సంస్థలు వేరే హౌస్ లు తదితర సంస్థలకు నకిలీ బ్రాండ్లని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

రూ.లక్షల్లో ఆదాయం..

ఒక్కో కేసు బాక్సుకు లీటర్ బాటిళ్లు 12, అరలీటరువి 24 చొప్పున ఉంటాయి. ఒక్కో దుకాణంలో రోజుకు సరాసరి 10 కేసుల లోకల్ వాటర్ బాటిళ్లు విక్రయించినా వాటిద్వారా ఎమ్మార్పీలోనే రూ.1440 అదనంగా ఆదాయం వస్తోంది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 400 దుకాణాల్లోనూ సాగే లోకల్ వాటర్ బాటిళ్ల విక్రయాల ద్వారా రోజుకు రూ.5.76 లక్షలు ఆదాయం వస్తోంది. నాణ్యతలేని లోకల్ వాటర్ బాటిళ్ల ద్వారా ప్రయాణికుల ఆరోగ్యం, జేబును గుల్ల చేస్తూ వ్యాపారులు పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నకిలీ వ్యవహారం బహిరంగంగానే సాగుతున్నా ఆహార భద్రత, తూనికలు-కొలతల శాఖాధికారులు గానీ, ఆర్టీసీ యంత్రాంగంగానీ చర్యలు చేపట్టడం లేదు. నామమాత్రపు తనిఖీలకే పరిమితమవు తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ నకిలీ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

నకిలీ బ్రాండ్ల తయారీ వాటర్ ప్లాంట్లను సీజ్ చేయాలి

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ బ్రాండ్ల తయారీ వాటర్ ప్లాంట్లను సీజ్ చేయాలి. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి ప్రమాణాలు విధిగా పాటించే విధంగా చర్యలు చేపట్టాలి.

బాబావలి,
సిఐటియు నాయకులు

తరచూ తనిఖీలు చేస్తున్నాం

తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. నిబంధనలు, ప్రమాణాలు పాటించని నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నాం. మా దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకుంటున్నాం.

తస్లిమా,
ఫుడ్ ఇన్‌స్పెక్టర్

కార్పొరేట్ సంస్థలకు పచ్చని భూములు ధారాదత్తం

పాలకులు మారుతున్నా మారని ప్రజల జీవన ప్రమాణాలు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పవర్ ప్రాజెక్ట్ ల కోసమని పచ్చని భూములును కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ విమర్శించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ విధానాలు మారకపోగా గత ప్రభుత్వంలోని విధానాలనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందని అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌జిఒ హోంలో సిపిఎం పట్టణ నాల్గవ సభ నిర్వహించారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే సోలార్ పవర్ ప్రాజెక్ట్ కోసం 1. 62 లక్షల ఎకరాల సాగు భూమిని కార్పొరేట్లకు అప్పజెప్పిందని విమర్శించారు. నెల్లూరు జిల్లాలోని కరేడు గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ కోసం తమ భూములు ఇవ్వమనిప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రోడ్డు మీదకి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం లో బేతాపల్లి గ్రామంలో గత నెలలో మంత్రి నారా లోకేష్ వచ్చి భూమి పూజ చేశారన్నారు. ప్రస్తుతం సోలార్ పవర్ ప్రాజెక్ట్ కోసం మూడు గ్రామాలలోని ప్రజలు ఆ గ్రామాలను వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్‌ను సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెడ్‌పి శ్రీనివాసులు, ఇఎస్ వెంకటేష్, సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

11 మందితో పట్టణ నూతన కమిటీ

సిపిఎం పట్టణ 4వ మహాసభలో భాగంగా 11మందితో కూడిన పట్టణ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. పట్టణ కార్యదర్శిగా జగన్మోహన్, సభ్యులుగా బాబ్జాన్, రామ్మోహన్, జివిఎల్. నరసింహులు, ముస్తాక్, సాంబశివ, శివ ప్రసాద్, శంకర్ రెడ్డి, మాబున్నీసా, శాంతబాయ్, హరినాథ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

సిపిఎం పట్టణ కార్యదర్శి జగన్మోహన్

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, తదితరులు

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం : కలెక్టర్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

శ్రీసత్యసాయి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని కలెక్టర్ టిఎస్. చేతన్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మవరంలో "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్‌లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తామని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.' 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులు పుల్లన్న, కాటమయ్యను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

మున్సిపల్ పార్కును సందర్శించిన కలెక్టర్: ధర్మవరం గాంధీనగర్, రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల మున్సిపల్, బటర్‌ఫ్లై పార్కు లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధికి పలు సూచనలు జారీ చేశారు.బట్టర్ ఫ్లై పార్కులో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ సురేష్ బాబు, విఆర్ఒ రవిశంకర్ రెడ్డి, మున్సిపల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పెనుబోలు విజయ్ భాస్కర్, విద్యార్థులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి చదువుకు 'బాలయ్య' చేయూత

ప్రజాశక్తి-హిందూపురం

చిలమత్తూరు మండలానికి చెందిన విద్యార్థి చదువుకు స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ చేయూతను అందించారు. ఇటీవల చిలమత్తూరు మండలంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉప్పర నితిన్ అనే విద్యార్థి తన సమస్యను బాలయ్య వ్యక్తి గత కార్యదర్శి శ్రీనివాస్ రావుకు విన్నవించారు. తాను బాగా చదువుతున్నానని అయితే ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సమస్యలు అడ్డు వస్తున్నాయని చెప్పాడు. తన తండ్రి ఉప్పర శ్రీనివాస్ మృతి చెందడంతో ఆర్థిక సమస్యలతో అర్ధంతరంగా చదువును ఆపివేశానని వివరించాడు. ఈ విషయాన్ని బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్ రావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన బాలయ్య తన సొంత నిధులతో రూ.2.50లక్షలు ఇస్తూ చెక్కును తన కార్యాలయానికి పంపారు. దీంతో శనివారం శ్రీనివాస్ రావు చేతుల మీదుగా విద్యార్థి నితిన్‌కు చెక్కును అందజేశారు. సమస్యను విన్న వెంటనే విద్యార్థి విద్యాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన బాలయ్యకు విద్యార్థి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపార.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు విశ్వనాథరెడ్డి, చంద్రమోహన్, మంజునాథ్, నాగరాజు పాల్గొన్నారు.



విద్యార్థికి చెక్కును అందిస్తున్న శ్రీనివాస్ రావు

చినుకు పడితే విద్యుత్ సరఫరా బంద్

ప్రజాశక్తి - రొద్దం

చిన్నపాటి వర్షం పడితే చాలు రాత్రి వేళలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రొద్దం మండలంలో నెలకొంది. రాత్రి పూట వర్షం పడితేనే మండలంలోని రాగి మేకలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఉన్న గ్రామాల ప్రజలకు భయం పట్టుకుంటుంది. రాత్రి వేళలో చిన్నపాటి వర్షం వస్తేనే విద్యుత్‌శాఖ అధికారులు రాగిమేకలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాత్రంగా జాగారణ చేయాల్సి వస్తుంది. విద్యుత్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. శనివారం సాయంత్రం రొద్దం మండలంలో చిన్నపాటి చినుకులు పడ్డాయి. చినుకుటు పడిందే ఆలస్యం రాగిమేకలపల్లి సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా బంద్ అయింది. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. విషయాన్ని పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తుఆన్నరు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల స్పందించి విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వైసిపి నాయకుడి శ్రమదానం.. కాలువ శుభ్రం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ పరిధిలోని (31 వ వార్డు) హస్నాబాద్ లో కొన్ని వీధుల్లో డ్రైనేజీలు మురికి నీటితో నిండుకొని దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యను అధికారులకు, పాలకులకు విన్నవించినా ఫలితం కన్పించలేదు. దీంతో స్థానిక వైసిపి నాయకుడు రహమత్ స్పందించాడు. స్వయంగా పారతో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. రహమత్ డ్రైనేజీనీలను శుభ్రపరచడం. డ్రైనేజ్ కాలవలు మరమ్మతులు చేయడం పట్ల ఆ ప్రాంత ప్రజలకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రయినేజీ శుభ్రం చేస్తున్న వైసిపి నాయకుడు రహమత్

చేనేతలకు సహకారం

హిందూపురం : చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చేనేత కేంద్రంలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో హిందూపురంలోని చేనేత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి చిన్న తరహా చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం కింద 292 మంది గుర్తింపు పొందిన చేనేత కార్మికుల రూ.1.50 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు ఇందులో తొలివిడతగా 143 మంది లబ్ధి పొందే చేనేత కార్మికులకు రూ. 59 లక్షలు విడుదల చేస్తూ చేనేత అభివద్ధి సంస్థ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. దీని ద్వారా చేనేతలు తమ వత్తిలో నైపుణ్యం సాధించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి రామకృష్ణ, నవీన్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ భూమి కబ్జా

వ్యవసాయ భూమిగా కన్వర్షన్‌కు యత్నం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం చెలివెందుల గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ పక్కన ఉన్న భూమిని వసచిగురు ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు కబ్జా చేసుకున్నారు. కబ్జా చేసుకోవడమే కాకుండా ఆ భూమిని వ్యవసాయ భూమిగా కన్వర్షన్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకు సంబందించిన వివరాలు... హంద్రీనీవా కాలువ కోసం ప్రభుత్వం భూసేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించింది. సేకరించిన హంద్రీనీవా కాలువకు సంబంధించిన భూమిలో ఎల్‌పిఎం నెంబర్ 4655లో 44 సెంట్లు, ఎల్‌పిఎం నెంబర్ 4623లో 50 సెంట్లు స్థలాన్ని వస చిగురు ఎంటర్‌ప్రైజెస్ వారు కబ్జా చేసుకున్నారు. అవినీతి అధికారుల అండదండలతో ఆ భూమిని వ్యవసాయ భూమిగా కన్వర్షన్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు మేల్కొని సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఉంది.

కెజిబివిలో కెరీర్ కాన్ఫరెన్స్

కనగానపల్లి : మండల పరిధిలోని కేజీబీవీలో జిల్లా ఉపాధి కల్పనాధికారి యస్ పల్లవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు శనివారం కెరీర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత చదువులు చదవడానికి, తమ భవిష్యత్తును మలుచుకోవడానికి ఎలా వ్యవహరించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థినులతో జిల్లా ఉపాధి కల్పనాధికారి పల్లవి

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళదామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమంపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఆయా అంశాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, జడ్పిటిసి నాగభూషణం, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, రామాంజి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనేసముద్రం దిలీప్, తిప్పేరుద్రయ్య, గిరీష్ కుమార్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం

ప్రజాశక్తి-హిందూపురం

ప్లాస్టిక్ ని శాశ్వతంగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. ఈ సందర్భగా కళాశాల ఆవరణం బయట ప్రదేశంలో రోడ్డుకిరువైపులా పడివున్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలంటీర్లను ప్రిన్సిపల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు ఎల్ఆర్ రమేష్, భోజప్ప, ప్రకాష్రావు, ఎన్ సి సి అధికారి సరస్వతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఎంజీఎం మైదానంలో ఆర్‌డిటి కోచ్ సల్మాన్ ఆర్గనైజర్‌గా ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో వివిధ పాఠశాలల నుంచి బాలురు 18, బాలికల 8. బాలబాలికల 6 జట్లు పాల్గొన్నాయి. బాలుర జట్ల పోటీల్లో చిన్మయ జట్టు విజేతగా నిలచింది. బాలికల జట్టులో వాసవి విన్నర్స్ విజేతగా నిలచింది. బాలబాలికల జట్టులో ఎల్‌ఆర్‌జి పాఠశాల, మనస్వీ పాఠశాల జట్టులు పోటీ పడి మనస్వీ పాఠశాల జట్టు విజేతగా నిలచింది. విజేతలకు ఆర్గనైజర్ సల్మాన్, ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, వివిధ పాఠశాలల పిడిలు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ విద్యాలయ ప్రిన్సిపల్ సరళ, మహేష్ బాబు, చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ క్రీడాకారుడు రఘు, సపోర్ట్ యూత్ లీడర్స్ మహిత, యహ్య, పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న సునంద (45) ఆకస్మికంగా మృతి చెందడం పట్ల మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని నాలుగో డివిజన్ లో సునంద ఒప్పంద కార్మికురాలిగా పనిచేస్తోంది. సునంద మృతి వార్త తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుమోశీన, శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్ తదితరులు ఉన్నారు.

వినూత్న రీతిలో మున్సిపల్ కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు వినూత్నరీతుల్లో నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం రహదారిపై వంటా వార్పు నిర్వహించి నిరసన తెలిపారు. కొందరు కార్మికులు నడిరోడ్డుపై పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు 7 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నిరసనకు పారిశుధ్య కార్మికులు మద్దతు తెలిపారు. మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ, గణేష్, రమేష్, సాయినాథ్‌రెడ్డి, సద్దాం హుస్సేన్, మున్సిపల్ పార్కిల్ సంఘం నాయకులు రామయ్య, పెద్దన్న, గోవిందు, నాగార్జున, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. శిబిరాన్ని ఎపి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఈఎస్.వెంకటేష్ సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు 24 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. లేనిచో భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌ను కలిసి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జెవి.రమణ, కోకన్వీనర్ టి.అయూబ్‌ఖాన్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గు నాగరాజు, జయచంద్ర, ఎం.బాబు, ముకుంద, కార్మిక సంఘం నాయకులు లక్ష్మీ, ఓబులేసు, చెన్నకేశవులు, ఎమ్మెస్.ఆదినారాయణ, పుల్లన్న, వెంకటరాముడు, కార్మికులు అనిల్, దస్తగిరి, యోగి, పెద్దన్న, గంగాధర్‌రెడ్డి, హరి, నారాయణస్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర టౌన్ : మున్సిపల్ కార్మికులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. వీరి ధర్నాకు సిఐటియు, సిపిఎం, కెవిపిఎస్ నాయకులు మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు బాలు, సిపిఎం రామాంజనేయులు, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో వంటా వార్పు కార్యక్రమం చేపట్టిన మున్సిపల్ కార్మికులు

ధర్మవరంలో దీక్షా శిబిరంలో కూర్చున్న మున్సిపల్ కార్మికులు

మడకశిరలో నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-నల్లమాడ

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మంత్రి సవితమ్మ మండలంలో పర్యటించారు. వారు స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సిపిఎం మండల నాయకులు గోవిందు అన్నదాత సుఖీభవ, భూసమస్యలు, డ్రైయినేజీ, సీసీ రోడ్లు, బకాయి ఉపాధి బిల్లులపై మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. వారి వెంట టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ నాగభూషణ నాయుడు, రామచంద్ర, పూలరామయ్య, ప్రకాష్, సలాం, బాబావలి ఉన్నారు.

డైట్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-బుక్కపట్నం

డైట్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా ప్రభుత్వ విద్య శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. 2025 డైట్ సెట్ మొదటి విడత కౌన్సిలింగ్ ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకూ జరుగుతుందన్నారు. మొత్తం 156 మంది విద్యార్థులకు గానూ 19వ తేదీ వరకూ జరిగిన అడ్మిషన్లలో 31 మంది అడ్మిషన్ పొందారని తెలిపారు. వారిలో 21 మంది ప్రభుత్వ డైట్ కళాశాలలో, 10 మంది బాలాజీ కళాశాల అనంతపురంలో అడ్మిషన్ పొందారని తెలిపారు. అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఈ నెల 25వ తేదీ నుంచి తమకు కేటాయించిన కళాశాలలో హాజరుకావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని గోనిమేకలపల్లి గ్రామ ఎంపిపి పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆమెను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వరలక్ష్మి ఈ పాఠశాలలో 8 ఏళ్లుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భారతి, ఎస్ఎంసి ఛైర్మన్ మనోహర్, ఉపాధ్యాయురాలు స్వర్ణలత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

మహిళలపై దాడి కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక బిసి కాలనీలో మహిళలపై విచక్షణారహితంగా దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు అప్‌గ్రేడ్ స్టేషన్ సిఐ మారుతి శంకర్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ రాత్రి బిసి కాలనీలో భూమేపల్లి తేజ ఆమె తల్లి పర్వీన్ పట్ల అదే కాలనీకి చెందిన శ్రీనివాసులు నడివీధిలో అసభ్యకరంగా ప్రవర్తించి వారిపై దాడి చేసినట్లు వారు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. సిఐ మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స.హ. చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సమాచార హక్కు చట్టం గురించి అధికారులకు అవగాహన అవసరమని ఎపిఎంఐపి పిడి సుదర్శన్ తెలిపారు. పట్టణంలోని జిల్లా రైతు సేవా కేంద్రంలో శనివారం ఉద్యానవన శాఖ ఎమ్ఐ ఇంజినీర్లు, సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. పిడి మాట్లాడుతూ ఈ చట్టం ప్రజలు, రైతులకు చాలా ఉపయోగకరం అన్నారు. అధికారుల వద్దకు సమాచారం కోసం వస్తే ఏ విధంగా అందించాలి, ఎన్ని రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి అనే విషయాలపై అవగాహన ఉండాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి నవీన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి గ్రామ, మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అప్పిలేట్ అధికారి ఉంటారన్నారు. ఎవరైనా సమాచారం ఇవ్వకపోతే అప్పిలేట్ అధికారి చర్యలు తీసుకుంటారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు అవగాహన కల్పిస్తున్న ఎపిఎంఐపి పిడి

వార్డెన్లు కెజిబివి హాస్టల్లోనే నిద్రించాలి : ఆర్డీవో

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

కెజిబివిలో విద్యార్థినులకు ప్రభుత్వం కల్పించే అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవో మహేష్ ఆదేశించారు. ఆర్డీవో శుక్రవారం రాత్రి మండలంలోని మోటుమర్ల గ్రామంలో ఉన్న కెజిబివిని సందర్శించి హాస్టల్, తరగతి గదులను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థినులతో ముచ్చటిస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడగడంతో మినరల్ వాటర్ అందడం లేదని తెలిపారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేపటి నుంచి తప్పనిసరిగా విద్యార్థినులకు మినరల్ వాటర్ ఇవ్వాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వార్డెన్లు రాత్రివేళ తప్పనిసరిగా హాస్టల్లోనే నిద్రించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల ద్వారా ఎలాంటి ఫిర్యాదులు అందినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన విద్యను అందించాలని, పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

విద్యార్థినులతో ముచ్చటిస్తున్న ఆర్డీవో మహేష్

హోంమంత్రి పర్యటనపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి-మడకశిర టౌన్

రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఈ నెల 21వ తేదీ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. మంత్రి పర్యటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. మంత్రి పర్యటనలో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి, విజయవంతం చేయాలని కోరారు.

మంత్రి పర్యటన స్థలాల పరిశీలన

మడకశిర : హోం మంత్రి అనిత నియోజకవర్గంలో పర్యటించే స్థలాలను శనివారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. మంత్రి పాల్గొనే కార్యక్రమాలు, దానికి సంబంధించిన ఏర్పాట్లపై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సిఐ రాజకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బిఎస్ గురుమూర్తి, మండల కన్వీనర్లు నాగరాజు, లక్ష్మీనర్సప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, ఈరన్న, నాగరాజు, నగేష్ బాబు ఉన్నారు.

మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా పూలశివప్రసాద్

ప్రజాశక్తి-కొత్తచెరువు

పుట్టపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. శివప్రసాద్ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పని చేస్తూ అంచెలంచెలుగా ఈ స్థాయికి ఎదిగారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే సింధూరరెడ్డి గెలుపు కోసం విశేష కృషి చేశారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతంతో పాటు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం తన వంతు కృషి చేశానన్నారు. తన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యేని, జనసేన జిల్లా అధ్యక్షులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

టిసి.వరుణ్‌ను కలిసిన పూల శివప్రసాద్

అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లొద్దు

ప్రజాశక్తి-లేపాక్షి

గ్రామాల్లో ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సిఐ జనార్ధన్ సూచించారు. మండలంలోని మైదుగోళం గ్రామంలో శనివార ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా సిఐ ముఖ్య పర్యవేక్షకులుగా హాజరయ్యారు. ముందుగా పోలీసులు గ్రామంలోని రౌడీషీటర్లు, పాతనేరస్తులు, అనుమానితుల ఇళ్లలో తనిఖీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ప్రజలు మట్కా, పేకాట, తదితర ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంత జీవనం గడపాలని సూచించారు. ముఖ్యంగా అందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండాలన్నారు. ప్రజా వ్యతిరేక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ జనార్ధన్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

గ్రామాల్లో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-రొద్దం

'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు శనివారం మండలంలోని రొద్దం, శేషాపురం, పెద్దకోడిపల్లి, తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛను రూ. 4వేలకు పెంచి ప్రతి నెలా 1వ తేదీనే ఇస్తుందని, ఒక కుటుంబంలో ఉన్న విద్యార్థులందరికీ తల్లికి వందనం అమలుచేసిందని వివరించారు. అలాగే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, నాయకులు వీరాంజి, పవన్, శ్రీనాథ్‌చౌదరి, అరుణ్‌రెడ్డి, డీలర్ శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్టప్ప, సిద్ధన్న, పంచాయతీ అధ్యక్షులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడి కుటుంబ సభ్యుడి పొలంలో పంట ధ్వంసం

ప్రజాశక్తి-కొత్తచెరువు

మాజీ సైనికుడు గూడా వెంకటేశులు మృతి చెందగా ఆయన కుమారుడు కొత్తచెరువుకు చెందిన శ్రీనివాసులుకు ప్రభుత్వం పుట్టపర్తి మండలంలోని కప్పలబండ పొలంలో 5.25 ఎకరాల డి పట్టా భూమి ఇచ్చింది. అందులో శ్రీనివాసులు పంట సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే ఈ నెల 18వ తేదీ రాత్రి ఈ భూమి తమది అని అనంత కృష్ణప్ప ఆయన కుమారుడు అనంత జయచంద్ర భూమిలోకి ప్రవేశించి సాగులో ఉన్న పంటను ధ్వంసం చేశారు. దీంతో బాధితులు పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి తోడు పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఆర్డీవో పోలీసులకు సూచించారు.

ధ్వంసం చేసిన పంటను చూపుతున్న రైతు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : PUTTAPARTHY
I.A.NO: 351/2022 in OS. NO: 174/2018

Between:
Mangala Nagaraju ...వాది
And
1) K.Kristappa died by L.rs.,
2) K. Bhaskar
3) K. Savithramma
4) K. Ganga devi
5) Lakshminarasamma
6) Chinnagamma ...ప్రతివాదులు

ప్రతివాది నెం.4కి నోటీసు

To,
R4: K. గంగదేవి W/o రమణ, వయస్సు 46 సం., హిందు, R/o మల్లెంపల్లి గ్రామము, ధర్మవరం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాదికి అయిన కె.క్రిష్టప్ప S/o నరసింహులు మరణించడం వలన అయన వారసులుగా మిమ్మలను పై దావాలో పార్టీగా చేర్చును పిటిషన్ నంబరు I.A.NO: 351/2022 ను దాఖలు చెయ్యడమైనది. సదురు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తం 29-07-2025 వ తేదిన ఉదయం 10:30 గంటలకు పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు మీరు స్వతహాగా కానీ, లేక వకీలు ద్వారా కాని పై దావాలో హాజరై, మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల పై దావాలో కోర్టు వారు మీ పరోక్షంగా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

P.PRASAD, M.B.A., LL.B.,
Advocate, Puttaparthy

మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా భూక్యాచంద్రకళ

ప్రజాశక్తి-తనకల్లు

తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా మండలంలోని గేమేనాయక్‌తండా పంచాయతీ పరిధిలోని తులసేనాయక్ తండాకు చెందిన భూక్యాచంద్రకళను నియమించినట్లు ఆమె తెలిపారు. తనకల్లులో శుక్రవారం ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాకు ఈ అవకాశం కల్పించారన్నారు. దీంతో సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో సుమారు 36 గిరిజన తండాలు ఉన్నాయని, అందుకను గుణంగా గిరిజనులకు ప్రాధాన్యత ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లోర్‌బాల్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-బుక్కపట్నం

రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీల్లో పాల్గొనే అండర్-14, 19 విభాగాల్లో జిల్లా జట్లను శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక చేశారు. హెచ్‌ఎం జగదీష్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించగా సుమారు 50 మంది హాజరయ్యారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఆగష్టు 3వ తేదీ పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి 19వ ఫ్లోర్ బాల్ పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో జిల్లా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూల ప్రసాద్, పిడిలు రామకృష్ణ, ఉషారాణి, స్వర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వారాంతపు సెలవులు పురస్కరించుకొని స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు శిల్పారామం ఏవో ఖాదర్‌వలి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకూ బెంగళూరుకి చెందిన కళాకారుల నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-తాడిమర్రి

మండలంలోని చిల్లకొండయ్యపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఎంపిడిఒ రంగారావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలు వంద రోజులు పని ఉపయోగించుకోవాలన్నారు. కరువు మండలం కావడంతో అదనంగా 50 రోజుల పని కేటాయిస్తామని తెలిపారు. అలాగే స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకటకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, సాంబ, కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రంగారావు

హంద్రీనీవా నీటితో చెరువులు నింపండి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మండలంలోని హరేసముద్రం, మడకశిర చెరువులను హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో నింపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ చెరువులు నిండితే వాటి కింద ఉన్న భూమిలో భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో నీరు పుష్కలంగా లభిస్తాయి. తద్వారా సాగు విస్తీర్ణం పెరుగుతుంది. మడకశిర చెరువు కింద సుమారు 700 ఎకరాలకు పైగా, హరేసముద్రం చెరువు కింద 900 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ రెండు చెరువులకు నీరు వదిలితే 1600 ఎకరాల్లో పంటలు సాగవుతాయి. ఆ చెరువులు నింపడం వల్ల వాటి చుట్టూ సుమారు 7 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. ఒక్కసారి కాలువల ద్వారా చెరువుకు నీరు వదిలితే దాదాపు ఏడాదిన్నర పాటు ఆ పరిధిలో ఉన్న బోరు బావుల్లో ఎలాంటి నీటి కొరత లేకుండా రైతులు పంటలు సాగు చేసుకోవచ్చు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సకాలంలో హంద్రీనీవా కాలువల ద్వారా నీరు వదిలి ఈ రెండు చెరువులను నింపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.


హంద్రీనీవా కాలువ

ఎమ్మెల్యే కందికుంటకు సొసైటీ అధ్యక్షుడు సన్మానం

ప్రజాశక్తి-కదిరి టౌన్

రూరల్ మండలంలోని గొల్లోల్లచెరువు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా కొండమనాయునిపాల్యంకి చెందిన నాగూరి శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. దీంతో ఆయన శనివారం పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నాగూరి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తాను పాతికేళ్లుగా టిడిపిలో కార్యకర్తగా కొనసాగుతున్నానన్నారు. అంకిత భావంతో పనిచేసినందుకు పార్టీ అధిష్టానం గుర్తించి సొసైటీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కందికుంట, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, రైతులకు లబ్ధి చేకూర్చేలా పని చేస్తానని తెలిపారు. గతంలో రుణాలు తీసుకోని రైతులకు కూడా రుణాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు సొసైటీ నూతన అధ్యక్షుడిని కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ పోటీల విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

మూడు రోజులుగా స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఘన విజయం సాధించిన రామాపురం, మాల్యవంతం హైస్కూల్ విద్యార్థులను పలువురు అభినందించారు. రామాపురం హైస్కూల్‌లో శనివారం క్రీడాకారులకు హెచ్‌ఎం వెంకటనాయుడు, పిడి లక్ష్మీనారాయణ ట్రోఫీని అందజేసి అభినందించారు. విద్యార్థులు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులను నాయకులు కేశవయ్య, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ సుజాత, చంద్రబాబు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహ్మద్‌జాన్, వరదరాజులు, శ్రీదేవి, పుష్పలత, షాహినా సుల్తానా బేగం, ప్రమీల, కామాక్షి, పద్మావతి, సుమలత, బాలాజీ, నాగమల్లేష్ పాల్గొన్నారు. అలాగే ఆర్‌డిటి రూరల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మాల్యవంతం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు(బాలికలు, బాలురు) రన్నర్స్‌గా నిలిచినట్లు హెచ్‌ఎం చెన్నకృష్ణారెడ్డి తెలిపారు. పదో తరగతి విద్యార్థి భరత్‌కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు పిడి నాగరాజు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

రామాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖరీఫ్ ఆశలు ఆవిరి..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ ఆశలపై రైతుల ఆశలు ఆదిలోనే ఆవిరైపోయాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి పదునైన వర్షాలు కురవలేదు. పడిన అరకొర వర్షాలకు అక్కడక్కడ పంటలు వేసినా ఎండిపోతున్నాయి. విత్తనం పడని భూమి ఇంకా చాలా ఎక్కువగానే ఉంది. పది శాతంలోపే పంటలు సాగయ్యాయి. ఇక విత్తనం విత్తుకునే సమయం కూడా దాటిపోవడంతో ఖరీఫ్‌లో ఇక ప్రధాన పంటల సాగు ప్రశ్నార్థకమయ్యే అవకాశం ఉంది. వేరుశనగ పంట 10వేల ఎకరాల్లోపు సాగైంది. ఇక అదును దాటడంతో వర్షాలొచ్చినా ఇతర పంటల వైపే రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ప్రత్యామ్నాయం వైపు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇంకా ప్రధాన పంటల సాగుకు సమయం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆగస్టు మొదటి వారం వరకూ వేరుశనగ సాగు చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ రైతులు మాత్రం అదును దాటినందున వేరుశనగ వేయడానికి పెద్దగా ఆసక్తి చూపే పరిస్థితి లేదు. ఎక్కువ మంది రైతులు కంది పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. అయితే కంది విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేక వాటి కోసం రైతులు ముమ్మరంగా వెతుకులాట మొదలు పెట్టారు. ఇతర ప్రత్యామ్నాయ విత్తనాల కోసం వెతుకుతున్నారు. ఇంకోవైపు ఈ వారంలో అటు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు, హంద్రీనీవాకు నీటి విడుదల జరిగింది. హంద్రీనీవాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీటి విడుదల చేపట్టారు. తుంగభద్రకు శుక్రవారం నీరు విడుదల చేశారు. వచ్చే వారంలో రెండింటి ద్వారా నీరు జిల్లాకు చేరనుంది. తద్వారా ఆయకట్టు రైతుల్లో కొంత ఆందోళన తగ్గే అవకాశం ఉంది. ఇక రాజకీయంగా ఈ వారంలో తాడిపత్రి అంశమే ప్రధానంగా ముందుకొచ్చింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అనుమతించబోమని మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో శుక్రవారం పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు మరోమారు ప్రయత్నించారు. అయితే పోలీసులు ఆయన్ను గృహ నిర్బంధం చేశారు. అయితే తక్కిన నేతలు అందరూ వెళ్లి రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమం నిర్వహించారు. ఇక మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఈ వారంలో అనంతపురం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలోని డంపింగ్ యార్డు మార్పు అంశం తెరపైకి వచ్చింది. తమ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయవద్దంటూ నారాయణపురం, నాగిరెడ్డిపల్లి, నరసనాయునికుంట గ్రామాల రైతుల ఆందోళనకు దిగారు. దీనికి అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలిపాయి. అయితే అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ మాత్రం డంపింగ్ యార్డు మారితీరుతుందని చెబుతున్నారు. ఇది ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది. సత్యసాయి జిల్లాలో రామగిరి ఎంపిపి ఎన్నిక మరోమారు వాయిదా పడింది. దాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలన్న టిడిపి ప్రయత్నం ఈసారి కూడా విఫలమైంది. వైసిపి ఎంపిటిసిలు ఎవరూ ఎంపిపి ఎన్నిక సమావేశానికి హాజరవలేదు. దీంతో ఎన్నిక వాయిదా పడింది.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం చేపట్టే 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా అధికారులు శనివారం జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించి, ప్రధాన కూడళ్లలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞలు చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు విక్రయించరాదని, వినియోగించరాదని దుకాణదారులకు నోటీసులు అందజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు.

ప్రజాశక్తి-పెనుకొండ

ప్లాస్టిక్‌ను నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గాంధీ సర్కిల్ వద్ద విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగ్‌లు ముద్దు.. అని ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందేలా చూడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్, వస్తువుల వాడకాన్ని నిషేధించి పేపర్ సంచులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహశీల్దార్ స్వాతి, మున్సిపల్ కమిష నర్ సతీష్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు పోతిరెడ్డి, టిడిపి పట్టణ, మండల కన్వీనర్లు శ్రీరాములు యాదవ్, ఈశ్వరప్రసాద్, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, షౌకత్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు రైల్వే స్టేషన్‌లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులను సేకరించి ప్రయాణికులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేశవరావు, జంతు శాస్త్ర అధ్యాపకులు డా. హరీష్ బాబు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రతాప్, కాంతారావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ యశోదరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్ :మండలంలోని వెంకటరెడ్డిపల్లి ఎంపియుపి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హెచ్ఎం నారాయణస్వామి, గిరిజమ్మ, భారతమ్మ, కరుణ, రేష్మ, ఆనందమ్మ, నరేష్‌కుమార్, బాబు, చంద్రశేఖర్, ఎస్ఎంసి ఛైర్మన్ రవి పాల్గొన్నారు.

మడకశిర టౌన్ : పట్టణ ప్రజలు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని నగర పంచాయతీ ఛైర్మన్ నరసింహరాజు కోరారు. ముందుగా స్థానిక వాల్మీకిసర్కిల్ నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకూ విద్యార్థులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ జగన్నాథం మాట్లాడు తూ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించామని, ఎవరైనా వినియోగిస్తే చర్యలు తప్పవన్నారు.

పుట్టపర్తిలో వారపు సంతలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రముఖులు

కార్యక్రమం వైస్ ఛైర్మన్లు, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : మండలంలోని పోతుకుంట గ్రామంలో ఎంపిడిఒ సాయి మనోహర్, డిప్యూటీ ఎంపిడిఒ వెంకటేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవవైవిధ్యంపై కలిగే దుష్ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు అధికారులతో కలిసి సిద్దయ్యగుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. ఓల్డ్ మున్సిపల్ గెస్ట్ హౌస్ పరిసరాల నుంచి విషసర్పాలు బయటకు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, డీఈ వీరేష్, నాయకులు చంద్ర, ఓబులేష్, నబిరసూల్, పురుషోత్తంగౌడ్, రాజారెడ్డి, గిరిరాజు నగేష్, అడ్డగిరి శ్యామ్, సోమ్లానాయక్, ఓంప్రకాష్, డిష్ రాజు, చిన్న లింగమయ్య, గంగాధర్, జగ్గా నాగరత్నమ్మ, మహాలక్ష్మి, విజయలక్ష్మి ఉన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు వాడితే చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివయ్య హెచ్చరించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో వారపు సంత జరిగింది. మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది వారపు సంతలో వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ఇకపై సంతలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

పుట్టపర్తి రూరల్ : మండలంలోని పెడపల్లి గ్రామంలో పుట్టపర్తి ఐసిడిఎస్ సిడిపిఒ జయంతి ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిడిపిఒ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములం అవుదామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు రేణుక, అనిత, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : నంబులపూలకుంటలో ఎంపిడిఒ పార్థసారథి ఆధ్వర్యంలో పారిశుధ్యం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. పాత పంచాయతీ కార్యాలయం వద్ద శుభ్రం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై షాపు యజమానులకు నోటీసులు జారీ చేశారు. అతిక్రమిస్తే విధిస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఎంఇఒ సుబ్బిరెడ్డి, హెచ్ఎం మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణం శుభ్రం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్ర మంలో డిడిఒ జనార్ధనరావు, ఎంపిడిఒ యం.నరసింహనాయుడు, ఏవో జి.శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ పి.క్రిష్ణప్ప, ఎస్ఐ సోమశేఖర్, హౌసింగ్ అధికారి విశ్వనాథ్, హెచ్ఎం పాల్గొన్నారు.

లేపాక్షి : ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహమూర్తి, ఎంఇఒలు నాగరాజునాయక్,

పెనుకొండలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి సవిత, విద్యార్థులు

కుళ్లాయప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయం సిబ్బంది కవిత, వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిబండ : ప్లాస్టిక్ నిషేధంపై పురవీధుల గుండా మండల స్థాయి అధికారులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అధికారులు వీధి వ్యాపారులకు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ ను వాడరాదని, ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ కేశవరెడ్డి, ఎంజెపి కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, వ్యవసాయ అధికారి వీరనరేష్, ఈవోఆర్‌డీ నాగరాజునాయక్, ఎంజెపి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినియోగించరాదని ఎంపిడిఒ శివరామప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు జనరల్ స్టోర్స్, హోటళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ అంజనప్ప, సెక్రటరీ శంకర్, సర్పంచి గోవిందు, నాయకులు డాక్టర్ హరికృష్ణ, హైస్కూల్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగి : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పని చేద్దామని ఎంపిడిఒ రెడ్డప్ప, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముందుగా ప్రధాన రహదారుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి, దుకాణదారులకు సెక్రటరీలు నోటీసులు పంపిణీ చేశారు. కొడిగెనహళ్లిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ విజయభాస్కర్, సర్పంచి బాలాజీ, నాయకులు సూర్యనారాయణ, సోమప్ప, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఎంపిడిఒ పోలప్ప ఆధ్వర్యంలో మండలంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామపంచా యతీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం హైస్కూల్ నుంచి కుమ్మరవాండ్లపల్లి వీధుల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఒ వెంకటరత్నం, ఎంఇఒ చిన్నికృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి భానుప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, వెలుగు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నల్లచెరువు : ఎంపిడిఒ రఘునాథ గుప్తా ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులు బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో జాతీయ రహదారిపై మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, సర్పంచి పంచరత్నమ్మ, హెచ్ఎం విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, ఈవోఆర్‌డి శకుంతలబాయి, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పరిగిలో దుకాణదారులకు నోటీసు ఇస్తున్న అధికారులు

స్పీడ్ పోస్ట్ ద్వారా సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొత్తచెరువు

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం అపోస్ మే నెలలో నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో పాసైన విద్యార్థులకు స్పీడ్ పోస్ట్ ద్వారా సర్టిఫికెట్లు పంపామని డిఇఒ జి.కృష్ణప్ప, వృత్తి విద్య జిల్లా కోఆర్డినేటర్ లాజర్ తెలిపారు. విద్యార్థులు ఓపెన్ స్కూల్‌లో ఆన్‌లైన్ ద్వారా పొందుపరిచిన అడ్రస్‌కు పదో తరగతి, ఇంటర్మీడియట్ మైగ్రేషన్ సర్టిఫికెట్లు పంపామన్నారు. వారి పరిధిలో ఉన్న పోస్ట్‌మ్యాన్‌ను సంప్రదించి సర్టిఫికెట్లు తీసుకోవాల్సిందిగా తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతికి ఎమ్మెల్యే నివాళి

తలుపుల : మండలంలోని ఓబులరెడ్డిపల్లికి చెందిన టిడిపి కార్యకర్త ఆదినారాయణ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆ గ్రామం వెళ్లి ఆదినారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి మండల నాయకులు ఉన్నారు

ఆదినారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

బాలకృష్ణచౌదరిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి మండల కన్వీనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరిని బూదిలి పంచాయతీ టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. బూదిలి సింగిల్‌విండో ప్రెసిడెంట్‌గా శంకర్‌రెడ్డి ఎన్నికైన సందర్భంగా కన్వీనర్ బాలకృష్ణచౌదరి సహకరించినందుకు ఆయనకు పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మంజునాథ్, నాయకులు ప్రభు, శంకర్, ఈడిగ రవి, నటరాజ్, విక్రమ్ కుమార్, రాజశేఖర్, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-నల్లచెరువు

మేజర్ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు 6 నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో కుటుంబ పోషణ భారమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం వరకూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న తమకు నెల నెలా సక్రమంగా వేతనాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు.

ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తాం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

నేటి విద్యా విధానంలో ఆధునిక కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంపొందించడమే మా పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపల్ కరణ్ స్వరూప్ సింగ్ తెలిపారు. విద్యార్థులు రొబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పట్టు సాధించడం కోసం వారిలోని సృజనాత్మకశక్తిని వెలికి తీయడం కోసం శనివారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. అలాగే ఆధునిక విజ్ఞానంతో రోబో తయారు చేయడానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కంప్యూటర్ బోధించే టీచర్లు పిల్లలకు రొబోటిక్ విజ్ఞానం ప్రాధాన్యత, డిజి ల్యాబ్ గురించి వివరించారు. కార్యక్రమంలో డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం